# పంచాయతీరాజ్ వ్యవస్థ

**1.** సమాజ అభివృద్ధి పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1952, అక్టోబరు 2 2) 1951, అక్టోబరు 2 3) 1950, అక్టోబరు 2 4) 1950, జనవరి 26

**2.** ఎవరి సిఫారసుల మేరకు సమాజ అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు?

1) వి.టి. కృష్ణమాచారి 2) వినోబా భావే 3) అంబేడ్కర్ 4) ఎస్.కె. డే

**3.** సమాజ అభివృద్ధి పథకానికి ఆర్థిక సహకారం అందించిన సంస్థ?

1) ప్రపంచ బ్యాంక్ 2) ఐక్య రాజ్య సమితి 3) యునిసెఫ్ 4) ఫోర్డ్ ఫౌండేషన్

**4.** జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1951 2) 1952 3) 1953 4) 1950

**5.** జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాన్ని 'నిశ్శబ్ద విప్లవమని' పేర్కొన్నదెవరు?

1) వల్లభయ్ పటేల్ 2) వి.టి. కృష్ణమాచారి 3) నెహ్రూ 4) ఎస్.కె. డే

**6.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఏర్పడిన సంవత్సరం?

1) 1955 2) 1956 3) 1957 4) 1958

**7.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీని ఏర్పాటు చేసిన ప్రధాని?

1) నెహ్రూ 2) మొరార్జీ దేశాయ్
3) లాల్ బహదూర్‌శాస్త్రి 4) శ్రీమతి ఇందిరాగాంధీ

**8.** అశోక్ మెహతా కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1975 2) 1976 3) 1977 4) 1978

**9.** అశోక్ మెహతా కమిటీ ప్రభుత్వానికి ఎప్పుడు నివేదికను సమర్పించింది?

1) 1977 2) 1978 3) 1979 4) 1980

**10.** అశోక్ మెహతా కమిటీని ఏర్పాటు చేసిన ప్రధాని?

1) మొరార్జీ దేశాయ్ 2) రాజీవ్ గాంధీ
3) శ్రీమతి ఇందిరా గాంధీ 4) ఎవరూ కారు

**11.** జి.వి.కె రావు కమిటీ ఏర్పడిన సంవత్సరం?

1) 1977 2) 1985 3) 1986 4) 1984

**12.** జి.వి.కె. రావు కమిటీని ఏర్పాటు చేసిన ప్రధాని?

1) శ్రీమతి ఇందిరా గాంధీ 2) రాజీవ్ గాంధీ
3) మొరార్జీ దేశాయ్ 4) వి.పి. సింగ్

**13.** దంత్‌వాలా కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1976 2) 1977 3) 1978 4) 1979

**14.** దంత్‌వాలా కమిటీని ఏర్పాటు చేసిన ప్రధాని?

1) శ్రీమతి ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్ 3) రాజీవ్‌గాంధీ 4) ఎవరూ కాదు

**15.** సీహెచ్. హనుమంతరావు కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1983 2) 1984 3) 1985 4) 1986

**16.** సీహెచ్. హనుమంతరావు కమిటీ నివేదికను సమర్పించిన సంవత్సరం?

1) 1984 2) 1985 3) 1986 4) 1987

**17.** సీహెచ్. హనుమంతరావు కమిటీని ఏర్పాటు చేసిన ప్రధాని?

1) శ్రీమతి ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్ 3) రాజీవ్‌గాంధీ 4) పి.వి. నరసింహారావు

**18.** పంచాయతీరాజ్ వ్యవస్థలపై రాజీవ్‌గాంధీ హయాంలో ఏర్పడిన కమిటీలు?

1) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ 2) పి.కె. తుంగన్ కమిటీ

3) వి.ఎన్. గాడ్గిల్ కమిటీ 4) పై మూడూ

**19.** ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ ఏర్పడిన సంవత్సరం?

1) 1986 2) 1988 3) 1989 4) 1977

**20.** పి.కె తుంగన్ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1986 2) 1988 3) 1989 4) 1987

**21.** వి.ఎన్. గాడ్గిల్ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1986 2) 1988 3) 1989 4) 1987

**22.** బ్లాక్‌స్థాయి ప్రణాళికీకరణపై అధ్యయనానికి ఏర్పడిన కమిటీ?

1) దంత్‌వాలా 2) ఎల్.ఎం. సింఘ్వీ 3) పి.కె. తుంగన్ 4) వి.ఎన్. గాడ్గిల్

**23.** జిల్లాస్థాయి ప్రణాళికపై అధ్యయనం చేయడానికి ఏర్పడిన కమిటి?

1) దంత్‌వాలా 2) ఎల్.ఎం. సింఘ్వీ 3) సీహెచ్. హనుమంతరావు 4) వి.ఎన్. గాడ్గిల్

**24.** పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదానిచ్చే అంశంపై ఏర్పడిన కమిటీ?

1) పి.కె. తుంగన్ 2) ఎల్.ఎం. సింఘ్వీ 3) అశోక్ మెహతా 4) వి.ఎన్. గాడ్గిల్

**25.** 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ పునరుత్తేజం' అనే అంశంపై ఏర్పడిన కమిటీ?

1) అశోక్ మెహతా 2) బల్వంత్‌రాయ్ మెహతా

3) ఎల్.ఎం. సింఘ్వీ 4) వి.ఎన్. గాడ్గిల్

**26.** 'సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ కార్యక్రమాల అమలు'పై ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా కమిటీ 2) అశోక్ మెహతా కమిటీ

3) జి.వి.కె. రావు కమిటీ 4) దంత్‌వాలా కమిటీ

**27.** 'పంచాయతీరాజ్ వ్యవస్థల పటిష్టతపై' ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా కమిటీ 2) అశోక్ మెహతా కమిటీ

3) జి.వి.కె. రావు కమిటీ 4) దంత్‌వాలా కమిటీ

**28.** 'గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన పథకాలపై పాలనా ఏర్పాట్లు' అనే అంశంపై ఏర్పాటైన కమిటీ?

1) జి.వి.కె. రావు కమిటీ 2) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ

3) బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా కమిటీ 4) ఎవరూ కాదు

**29.** కింది అంశాలను జతపరచండి:

| కమిటీ | నివేదిక సమర్పించిన సంవత్సరం |
|---|---|
| ఎ. దంత్‌వాలా | 1) 1978 |
| బి. ఎల్.ఎం. సింఘ్వీ | 2) 1986 |
| సి. పి.కె. తుంగన్ | 3) 1988 |
| డి. వి.ఎన్. గాడ్గిల్ | 4) 1989 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-2, బి-1, సి-4, డి-3

**30.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా – 1<br>కమిటీ | జాబితా – 2<br>నివేదిక సమర్పించిన సంవత్సరం |
|---|---|
| ఎ. బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా | 1) 1957 |
| బి. అశోక్ మెహతా | 2) 1978 |
| సి. జి.వి.కె. రావు | 3) 1984 |
| డి. సీహెచ్. హనుమంతరావు | 4) 1985 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-1, బి-3, సి-2, డి-4

**31.** అశోక్ మెహతా కమిటీ దేనికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది?

1) గ్రామసభ
2) మండల పంచాయతీ
3) జిల్లా పరిషత్
4) పంచాయతీ సమితి

**32.** ఎవరి అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సిఫారసు మేరకు మన దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు?

1) బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా కమిటీ
2) అశోక్ మెహతా కమిటీ
3) వి.ఎన్. గాడ్గిల్ కమిటీ
4) హంసరాజ్ కమిటీ

**33.** సమాజ అభివృద్ధి పథకాన్ని ఏ ఉద్దేశంతో ప్రారంభించారు?

1) అక్షరాస్యత పెంపు ద్వారా ప్రజల్లో అభివృద్ధి సాధించడం
2) ప్రజలు పాల్గొనడం ద్వారా గ్రామసర్వతోముఖాభివృద్ధి సాధించడం
3) స్థానిక వనరులపై సామాన్య ప్రజల నియంత్రణ పెంచడం
4) యాంత్రిక వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పత్తి పెంచడం

**34.** బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా కమిటీ అనుసారం జిల్లా కలెక్టర్ తప్పకుండా...

1) జిల్లా పరిషత్‌కు ఆవల ఉండాలి
2) ఓటు హక్కులేని జిల్లాపరిషత్ సభ్యుడు
3) ఓటు హక్కు ఉన్న జిల్లా పరిషత్ సభ్యుడు
4) జిల్లా పరిషత్ ఛైర్మన్

**35.** అశోక్ మెహతా కమిటీని నియమించిన ప్రభుత్వం?

1) జనతా
2) కాంగ్రెస్
3) జనతాదళ్
4) భారతీయ జనతా పార్టీ

**36.** అశోక్ మెహతా కమిటీ ఎన్ని సిఫారసులను సూచించింది?

1) 130 2) 131 3) 132 4) 133

**37.** పంచాయతీ సంస్థలపై వాఖ్యానిస్తూ "విఫలమైన దేవుడు కాదని, వాటికి సరైన విధులు, నిధులు సమకూరిస్తే విజయవంతంగా పనిచేస్తాయి" అని పేర్కొన్నదెవరు?

1) అశోక్ మెహతా 2) దంత్‌వాలా 3) గాంధీ 4) నెహ్రూ

**38.** "ప్రజాస్వామ్యం వేళ్లూనుకునే వ్యవస్థగా గాక, వేర్లు లేని వ్యవస్థగా మారింది" అని వ్యాఖ్యానించిన కమిటీ ఏది?

1) జి.వి.కె. రావు కమిటీ 2) సర్కారియా కమిషన్

3) రాజమన్నార్ కమిషన్ 4) సీహెచ్. హనుమంతరావు కమిటీ

**39.** బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా కమిటీ దేనికి సంబంధించింది?

1) పంచాయతీరాజ్ 2) మండల పరిషత్

3) కేంద్ర - రాష్ట్ర సంబంధాలు 4) సమాజ వికాసం

**40.** రాజకీయ పార్టీలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నది ఎవరు?

1) అశోక్ మెహతా కమిటీ 2) జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ

3) సర్కారియా కమిషన్ 4) ఎవరూ కాదు

**41.** బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా సూచించింది?

1) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ 2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ

3) నాలుగంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ 4) అయిదంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ

**42.** రెండంచెల పంచాయతీరాజ్‌ను సూచించిన కమిటీ?

1) అశోక్ మెహతా 2) బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా

3) దంత్‌వాలా 4) సీహెచ్. హనుమంతరావు

**43.** జిల్లా ప్రణాళికా బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించిన కమిటీ?

1) సీహెచ్. హనుమంతరావు 2) జి.వి.కె. రావు

3) దంత్‌వాలా 4) అశోక్ మెహతా

**44.** స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధత కల్పించాలని సూచించిన కమిటీ?

1) ఎల్.ఎం. సింఘ్వీ 2) పి.కె. తుంగన్ 3) 1, 2 4) రెండూకాదు

**45.** సమాజ అభివృద్ధి (Community Development) భావనను ఏ దేశం నుంచి గ్రహించారు?

1) బ్రిటన్ 2) కెనడా 3) దక్షిణాఫ్రికా 4) అమెరికా

**46.** న్యాయ పంచాయతీలను సూచించిన కమిటీ?

1) బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా 2) అశోక్ మెహతా

3) ఎల్.ఎం. సింఘ్వీ 4) మహలనోబిస్

**47.** మండల పంచాయతీ ఏర్పాటుకు అశోక్ మెహతా కమిటీ సూచించిన జనాభా?

1) 15,000 నుంచి 20,000 2) 10,000 నుంచి 15,000

3) 20,000 నుంచి 30,000 4) 30,000 నుంచి 40,000

**48.** పంచాయతీరాజ్ సంస్థల ఆధారంగా వికేంద్రీకరణ ప్రణాళికను సూచించింది?

1) బల్వంత్‌రాయ్ గోపాల్ మెహతా 2) అశోక్ మెహతా

3) వి.ఎన్. గాడ్గిల్ 4) ఎవరూకాదు

**49.** ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఖాతాలను ఎవరు ఆడిట్ చేస్తారు?

1) జిల్లా ఆడిట్ అధికారి 2) రాష్ట్ర ఆడిట్ సంచాలకులు

3) అకౌంటెంట్ జనరల్ 4) రాష్ట్ర ఆర్థిక సంఘం

**50.** పంచాయతీరాజ్‌కి సంబంధించి కొన్ని ముఖ్య ప్రయోజనాలు...

1) గ్రామీణ ప్రజల్లో రాజకీయ అవగాహన కల్పించడం 2) గ్రామీణ ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని అందించడం

3) గ్రామీణ ప్రజల క్షేమం కోసం పనిచేయడం 4) గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలను పెంచడం

**51.** పంచాయతీరాజ్ సంస్థలు ముఖ్యంగా నిధుల కోసం వేటిమీద ఆధారపడతాయి?

1) స్థానిక పన్నులు 2) ఆస్తి పన్నులు 3) ప్రభుత్వ ఆర్థిక సాయం 4) ప్రత్యేక పన్నులు

**52.** పంచాయతీరాజ్ వ్యవస్థను ఏ భావజాలంతో ఏర్పాటు చేశారు?

1) ప్రజాస్వామ్యాన్ని వికేంద్రీకరించడానికి

2) కమ్యూనిటీ సహకారం, అభివృద్ధి

3) ప్రజల భాగస్వామ్యంతో కూడిన ప్రభుత్వం

4) గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో రాజకీయ అవగాహన పెంపొందించడం

**53.** పంచాయతీలకు ప్రధాన రాబడి ఎక్కడి నుంచి వస్తుంది?

1) ఆదాయ పన్ను 2) సంపద పన్ను 3) ఎక్సైజ్ 4) భూమిశిస్తు

## జవాబులు

1-1; 2-1; 3-4; 4-3; 5-3; 6-3; 7-1; 8-3; 9-2; 10-1; 11-2; 12-2; 13-3; 14-2; 15-2; 16-1; 17-1; 18-4; 19-1; 20-2; 21-3; 22-1; 23-3; 24-1; 25-3; 26-1; 27-2; 28-1; 29-1; 30-3; 31-2; 32-1; 33-2; 34-4; 35-1; 36-3; 37-1; 38-1; 39-4; 40-1; 41-2; 42-1; 43-1; 44-3; 45-4; 46-3; 47-1; 48-1; 49-2; 50-3; 51-3; 52-1; 53-4.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**

www.eenadupratibha.net